ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశవ్యాప్తంగా గణేష్ చతుర్థి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
2. మధ్య శ్రేణి గతి శీల క్షిపణి అగ్ని-4 ను నిన్న ఒడిశాలోని చాందీపూర్‌లోని సమీకృత క్షిపణి ప్రయోగ క్షేత్రం నుండి విజయవంతంగా ప్రయోగించారు.
3. ఆంధ్రప్రదేశ్ లో వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.
4. భారత్ పారాలింపిక్ పోటీల్లో ఇప్పటి వరకు 27 పతకాలు సాధించింది. ఆరు స్వర్ణాలు, 9 రజతాలు, 12 కాంస్యలతో పతకాల పట్టికలో 17వ స్థానంలో కొనసాగుతోంది.

## GANESH CHATURTHI

ఈరోజు దేశవ్యాప్తంగా గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పది రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ప్రజలు తమ గృహాల్లో మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేస్తారు. ఈ ఉత్సవాలు గణేష్ నిమజ్జనంతో ముగుస్తాయి. గణేష్ చతుర్థి మహారాష్ట్రలో ఒక ప్రధాన ఆకర్షణ కాగా, ప్రజలు చాలా ఉత్సాహంగా పండగ జరుపుకుంటారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ముర్ము ఒక సందేశమిస్తూ... విజ్ఞానం, జ్ఞానం, శ్రేయస్సుకు గణపతి ప్రతీక అని, ఈ పండుగ మనల్ని వినయం, విధేయతతో నడుచుకునేలా బోధిస్తుందని అన్నారు. ఉప రాష్ట్రపతి ధంఖర్ తన సందేశంలో ... గణేశుడు, జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టం స్వరూపుడని, లక్షలాది మంది హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

పండగ సందర్భంగా  ఐక్యత, సోదరభావం, నిబద్ధత స్ఫూర్తిని  పెంపొందించుకోవాలని  ఉప రాష్ట్రపతి దేశ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందంగా పండగ జరుపుకోవాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

NSD

**VP-UP MP VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ , చిత్రకూట్ , మధ్యప్రదేశ్‌లో సత్నాలోని చిత్రకూట్‌లలో ఒక రోజు పర్యటన  కు వెళ్లనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో కొత్త సైనిక్ స్కూల్‌ను  ధంఖర్ ప్రారంభించనున్నారు. చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య దివ్యాంగ్ స్టేట్ యూనివర్సిటీలో  'ఆధునిక జీవితంలో ఋషి సంప్రదాయం ' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. మధ్యప్రదేశ్, చిత్రకూట్‌లోని దీనదయాళ్ పరిశోధనా సంస్థ వద్ద నానాజీ దేశ్‌ముఖ్ విగ్రహం వద్ద ఉపరాష్ట్రపతి నివాళులర్పిస్తారు.

NSD

**CONG-HARYANA LIST**

హర్యానా అసెంబ్లీ ఎన్నికల లో పోటి చేసే  31 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. పార్టీ సీనియర్ నేత  ,  మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా గర్హి సంప్లా కిలోయి స్థానం నుంచి పోటీ చేయనున్నారు.  పిసిసి అధ్యక్షుడు ఉదయ్ భాన్ హోడల్ నియోజకవర్గం  నుంచి, నిన్న కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్ వినేష్ ఫోగట్ జులనా   స్థానం  నుంచి, మాజీ మంత్రి గీతా భుక్కల్ ఝజ్జర్ నుంచి పోటీ చేయనున్నారు. రేవూరి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే చిరంజీవరావుకు మళ్లీ టిక్కెట్ ఇచ్చారు. హర్యానా అసెంబ్లీలోని మొత్తం   90 స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు జరుగుతాయి.

NSD

**AGNI 4-TESTING**

మధ్య శ్రేణి గతి శీల క్షిపణి  అగ్ని-4 ను నిన్న ఒడిశాలోని చాందీపూర్‌లోని  సమీకృత క్షిపణి

ప్రయోగ క్షేత్రం నుండి విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగం అన్ని రకాల కార్యాచరణ, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా నిరూపించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది.

NSD

**BSF BGB-MEETING**

బంగ్లాదేశ్ లో ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ దేశ పౌరులు అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశించకుండా నిరోధించాలని సరిహద్దు భద్రతా దళం ( BSF) బంగ్లాదేశ్ సరిహద్దు దళం ( BGB)ని కోరింది. ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దులో పరిస్థితిపై ఇరుపక్షాల సరిహద్దు కాపలా దళాలు ఒక సమావేశాన్ని నిర్వహించాయి . ఈ సందర్భంగా భారతీయ పౌరులు, బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటామని BGB హామీ ఇచ్చింది. ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దులో పరిస్థితి సాధారణంగా శాంతియుతంగా ఉందని, సరిహద్దు సమీపంలో నివసించే ప్రజల భద్రతతో పాటు అంతర్జాతీయ సరిహద్దు ను కాపాడుకోవడానికి కట్టుబడి ఉన్నామని BSF ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**ANDHRA-CM:**

ఆంధ్రప్రదేశ్ లో వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న విజయవాడ కలెక్టరేట్ లో మీడియా మాట్లాడారు. వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. "వరదల వల్ల రాష్ట్రంలో 28 మంది చనిపోయారని తెలిపారు. వరద నష్టం అంచనాపై ఈరోజు ఉదయం ప్రాథమిక నివేదిక పంపుతామని తెలిపారు . ముంపు ప్రాంతాల్లో క్రమంగా వరద నీరు తగ్గుతోంద ని తెలిపారు. వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు జరిగాయని, ఇందుకోసం 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నా రన్నారు. 1,300 పీడీఎస్ వాహనాలు సేవలందిస్తున్నాయని, ప్రతి కుటుంబానికి నిత్యావసరాల కిట్ అందజేసినట్లు ముఖ్యమంత్రి

చెప్పారు. అంతకుముందు చంద్రబాబు రాష్ట్రంలో వరద ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్ నుంచి సర్వే నిర్వహించారు. తెగిపోయిన బుడమేరు గట్టులను పరిశీలించి ఈ నది నీరు కొల్లేరు సరస్సులో కలుస్తున్న తీరును గమనించారు. నది గట్టులపై ఆక్రమణలను పరిశీలించారు. ప్రస్తుతం గట్టులకు జరుగుతున్న మరమ్మత్తు పనులను, కొల్లేరు సరస్సు చుట్టుప్రక్కల గ్రామాల పరిస్థితిని పరిశీలించారు.

**NSD**

**TG FLOOD SHIVRAJ:**

రాజకీయాలకు అతీతంగా తెలంగాణ వరద ప్రాంతాల్లోని ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లా పాలేరు మండలంలో ముంపు ప్రాంతాలను సందర్శించి , బాధితులతో మాట్లాడారు. పాలేరు నవోదయలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ , భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను చూడడం జరిగిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను తెలంగాణను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆదుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి పాల్గొన్నారు.

**NSD**

**IMD-వాతావరణం**

గుజరాత్, మహారాష్ట్ర, తూర్పు రాజస్థాన్‌లలో రేపటి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈరోజు కొంకణ్ , గోవా, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, ఒడిశాలో రేపు అతి భారీ వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది. పశ్చిమ మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్ , నైరుతి రాజస్థాన్‌లతో పాటు

ఛత్తీస్‌గఢ్‌లో రానున్న 6 రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. ఇదిలా ఉండగా , దక్షిణ భారతదేశంలో కేరళ , తెలంగాణ, కర్ణాటక తీరప్రాంతాల్లో ఈనెల 10వ తేదీ వరకు ఇదే వాతావరణ పరిస్థితులు నెలకొంటాయి.

NSD

## MSCI-INDIA CHINA

ఈ నెలలో మోర్గాన్ స్టాన్లీ క్యాపిటల్ ఇంటర్నేషనల్ ( MSCI) ఎమర్జింగ్ మార్కెట్స్ ఇన్వెస్టబుల్ మార్కెట్ సూచీలో వెయిటేజీ పరంగా చైనాను భారత్ అధిగమించింది. ఇండెక్స్ లో చైనా వెయిటేజీ 21.58 శాతం గా ఉండగా, భారత్ వెయిటేజీ 22.27 శాతంగా ఉంది. ఈ మేరకు మోర్గాన్ స్టాన్లీ ఒక ప్రకటనలో పేర్కొంది. చైనా మార్కెట్లు ఆ దేశంలో ఆర్థికపరమైన ఎదురీతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇబ్బంది పడగా , భారతదేశ మార్కెట్లు అనుకూలమైన స్థూల ఆర్థిక పరిస్థితుల నుండి లాభపడ్డాయని పేర్కొంది.

NSD

## UP ACCIDENT

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో నిన్న ఒక వాహనం, బస్సును ఢీకొన్న ఘటనలో నలుగురు పిల్లలతో సహా 12 మంది మరణించారు. మరో 16 మంది గాయపడ్డారు. 93వ నంబర్ జాతీయ రహదారి లోని చాంద్‌పా పోలీస్ స్టేషన్ పరిధిలోని మీటై గ్రామ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింద ని, క్షతగాత్రులు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నార ని ఆకాశవాణి ప్రతినిధితో హత్రాస్ జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. హత్రాస్ రోడ్డు ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఒక ప్రకటనలో రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ ఘటన చాలా బాధ కలిగించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ప్రమాదంలో గాయపడిన ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో , స్థానిక అధికారులు బాధితులకు

అన్ని విధాలుగా సహాయం చే స్తారని, మరణించిన ప్రతి కుటుంబానికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు , క్షతగాత్రులకు 50 వేల రూపాయలు అందజేస్తామని సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి తెలియజేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబానికి 2 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

NSD

**NT.PARALYMPICS**

పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్ - 2024లో భారత అథెట్లు సత్తా చాటుతున్నారు. మన దేశ క్రీడాకారుడు Hokato Hotozhe Sema, పురుషుల షాట్ పుట్ F57 ఫైనల్ పోటీలో కాంస్య పతకం గెలుచుకున్నారు. నాగాలాండ్ కి చెందిన Hokato, ఎంతో శ్రమపడి దేశ ప్రత్యేక బలగాల్లో చేరి , తన కలను సాకారం చేసుకున్నారు. కానీ , ఒక కౌంటర్ ఆపరేషన్ లో మందుపాతర పేలిన ప్రమాదంలో, ఆయన తన ఎడమకాలును మోకాలు వరకు కోల్పోయారు. కోలుకున్న తర్వాత పారా గేమ్స్ లో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. కాగా, భారత్ ఈ పోటీల్లో ఇప్పటి వరకు 27 పతకాలు సాధించింది. ఆరు స్వర్ణాలు, 9 రజతాలు, 12 కాంస్యలతో పతకాల పట్టికలో 17వ స్థానంలో కొనసాగుతోంది.

NSD

**SWATI MP-I 07.09.2024**

## UP ACCIDENT

In Uttar Pradesh, at least 12 people including four children were killed after a head-on collision between the vehicle in which they were travelling and a roadways bus in Hathras district yesterday. 16 others were injured in the accident. Talking to Akashvani News, District Magistrate of Hathras said, the mishap took place near village Meetai in Chandpa Police Station area on National Highway-93. The injured are undergoing treatment in the district hospital.

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in the Hathras road accident. In a

social media post, the President expressed condolences to the bereaved families who lost their loved ones. The President also wished speedy recovery to the injured.

Prime Minister Narendra Modi said, the incident is extremely painful. The Prime Minister also wished speedy recovery to the people injured in the mishap. In a social media post, Mr Modi said, under the supervision of the state government, the local administration is engaged in helping the victims in every possible way. Prime Minister Modi has announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund for the next of kin of each deceased. The injured will be given 50 thousand rupees. Uttar Pradesh Chief Minister Yogi Adityanath has also announced an ex-gratia of 2 lakh rupees for the family of each deceased and 50,000 rupees for the injured.

<><><>**CB/SUSHIL TIWARI/GORAKHPUR/MAIL/0424 HRS**

**SWATI MP-I 07.09.2024**

**AGNI 4-TESTING**

A successful launch of an Intermediate Range Ballistic Missile, Agni-4 was carried out from Integrated Test Range at Chandipur in Odisha yesterday. The Defence Ministry said, the launch successfully validated all operational and technical parameters. It said, the launch was conducted under the aegis of Strategic Forces Command.

<><><>**CB/ANUPAM/0426**

**SWATI MP-I 07.09.2024**

**CONG-HARYANA LIST**

The Congress has released a list of 31 candidates for Haryana assembly polls. Senior party leader and former Chief Minister Bhupinder Singh Hooda will contest from Garhi Sampla Kiloi seat. State Congress Chief Udai Bhan has been fielded from Hodal. Wrestler Vinesh Phogat who joined Congress yesterday got ticket from Julana. Former Minister in the State, Geeta Bhukkal will contest from Jhajjar. Sitting MLA Chiranjeev Rao has been again given ticket from Rewari. Polling for all 90 seats of Haryana Assembly will be held on 5th October.

<><><>**CB/ANUPAM/0428 HRS**

**SWATI MP-I 07.09.2024**

**VP-UP MP VISIT**

Vice President Jagdeep Dhankhar will be on a day-long visit to Gorakhpur and Chitrakoot in Uttar Pradesh and Chitrakoot at Satna in Madhya Pradesh today. Mr Dhankhar will inaugurate a new Sainik School in Gorakhpur district of Uttar Pradesh. He will preside as the chief guest at the two-day national seminar on 'Rishi Tradition in Modern Life' organized at Jagadguru Rambhadracharya Divyang State University at Chitrakoot in the state. The Vice President will also pay tribute at the statue of Nanaji Deshmukh at Deendayal Research Institute at Chitrakoot in Satna in Madhya Pradesh.

<><><>**CB/ANUPAM/0436 HRS**

**SWATI MP-I 07.09.2024**

**MSCI-INDIA CHINA**

India has overtaken China in terms of its weightage in the Morgan Stanley Capital International (MSCI) Emerging Markets Investable Market Index during this month. The weightage of India stood at 22.27 per cent as compare to 21.58 per cent of China in the index. Announcement in this regard was made by Morgan Stanley. The rebalancing reflects broader market trends. While Chinese markets have struggled on the back of economic headwinds in that country, India’s markets have benefited from favourable macroeconomic conditions. In the recent past, the country has posted a much superior equity market performance, driven by strong macroeconomic fundamentals of Indian economy as well as robust performance by the corporates. Further, the gains in Indian equity market have been broad based, reflected across large cap as well as mid-cap and small-cap indices. Key factors contributing to this positive trend include a 47 percent increase in foreign direct investment in the early part of this year, decreasing Brent crude prices, and substantial foreign portfolio investment in Indian debt markets. According to analysts’ estimate, post this rejig in the index, Indian equities could witness inflows of about 4 to 4.5 billion dollars.

<><><>**CB/SAKLEN/DIWAKER/0440**

**SWATI MP-I 07.09.2024**

**GANESH CHATURTHI**

The festival of Ganesh Chaturthi is being celebrated today across the country with great devotion. The day marks the birth of Lord Ganesha, who is a symbol of wisdom, prosperity and good fortune. Also known as

Vinayaka Chaturthi or Ganesh Utsav, the day marks the beginning of ten day long festivities during which people place clay idols of Lord Ganesha at their homes and worship them. The festivities conclude with with the grand event of Ganesh Visarjan, where the idols of Lord Ganesha are immersed in water bodies, symbolising the cycle of creation and dissolution. The idols are carried in grand processions from homes and pandals to rivers, lakes, or seas, accompanied by chants of "Ganapati Bappa Morya," bhajans, and dances. Ganesh Chaturthi is a major attraction in Maharashtra, where people celebrate it with great zeal.

<><><>**VARIOUS SOURCES/0456**

**SWATI MP-I 07.09.2024**

**PREZ VP-GANESH CHATURTHI**

President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar have greeted the nation on the occasion of Ganesh Chaturthi. In her message, the President said, the festival of joy and enthusiasm gives the message of social harmony and brotherhood. President Murmu said, Lord Ganesh is a symbol of knowledge, wisdom and prosperity and the festival motivates us to be humble and dutiful, and also promotes social cohesion. The President asked people to take a pledge on the occasion to collectively build a peaceful and prosperous India. Vice President Dhankhar in his message said, Lord Ganesha, the embodiment of wisdom, prosperity, and good fortune, holds a special place in the hearts of millions. He said, as Vighnaharta, Lord Ganesha inspires us to overcome challenges with courage, resolve and resilience. The Vice President asked countrymen to embrace the spirit of unity, brotherhood and a commitment on the joyous occasion to overcome obstacles in our collective endeavour.

<><><> PIB/0515 HRS

**SWATI MP-I 07.09.2024**

**BSF BGB-MEETING**

The Border Security Force (BSF) has asked Border Guard Bangladesh (BGB) to prevent Bangladeshi nationals from illegally entering Indian Territory in the wake of recent political developments in the neighbouring country. The border guarding forces of both sides held a meeting over the situation in the Indo-Bangladesh Border in which BGB assured to take all steps for the safety of Indian citizens and people belonging to minority communities in Bangladesh. In a statement, the BSF said, the situation on Indo-Bangladesh border generally remained peaceful and it is committed to maintain the sanctity of International Boundary along with safety and

security of populace residing near the border. It added that BSF personnel have been doing round the clock duties to guard the international border in mutual cooperation with BGB in light of Coordinated Border Management Plan. The BSF has also been holding village coordination meetings with the Indian villagers residing along the International border to make them aware about prevalent situation in Bangladesh and to seek their cooperation. It said, since August this year, 722 meetings at various levels were held by both the border-guarding forces. They also carried out around 1400 simultaneous coordinated patrolling in vulnerable border patches.

<><><>**CB/DIWAKER/ANUPAM/0521**

**SWATI MP-I 07.09.2024**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Gujarat, Maharashtra and East Rajasthan till tomorrow. The IMD said that very heavy rainfall will prevail over Konkan and Goa today, along with Coastal Andhra Pradesh, Yanam and Odisha tomorrow. The weather agency added that heavy rainfall will likely be over West Madhya Pradesh, Saurashtra, Kutch, Uttarakhand, East Uttar Pradesh and Southwest Rajasthan today as well as over Chhattisgarh during the next 6 days. Meanwhile, in South India, similar weather conditions will be present over Kerala, Mahe, Telangana and Coastal Karnataka till the 10th of this month. The IMD also predicted similar conditions over Jharkhand and Bihar today and over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura during next six days. Light to moderate rainfall is expected over West and Central India including Delhi-NCR during the week.

<><><>**ADARSH/0623**